# * విరాగి *

"కాశీనాథ్"

త్రనకు తీరని అవమానం వాటిల్లిందనే విషయం-అతని గుండెలో గడియారంలా కొట్టుకుంటోంది. కడసారి ఆమెయెదుట ప్రత్యక్షమయినాడు. అశాంతి అతన్ని తీవ్రంగా నిరాకరించినట్లు ముఖంచిట్లించింది. దానితో మధూలోని ఆశాసౌధాలన్నీ ఒక్కసారిగా కూలిపోయినాయ్. ఒక్కమాట మారుపల్కకుండా యెచ్చటికో సాగిపోతున్నాడు. సరస్వతి ప్రశాంతంగా వీణమీటుతూ నిలకడగా ప్రవహిస్తూంది. నావ ఒకటి ఆనదిపై నడుస్తోంది. తిన్నగా మధూను దగ్గరలో ఆగింది. తలవనితలంపుగా దాన్లో యెక్కాడు మధూ—గద్గదిక స్వరంతో గద్దించి అడిగింది ఒకస్త్రీ. మధూ ఆశ్చర్యపడ్డాడు. తన వృత్తాంతమునడిగిన ఆ జాలిగుండె స్త్రీ యెవరా ? అని—తడబడిన హృదయంతో—తానో విరాగినని వెల్లడించాడు—'మీ పేరు ?' అన్నాడు మధూ-'శ్రావ్యకంఠి' అని బదులు చెప్పింది—

అతడు యేదికోరాడో అదే తనకు లభ్యమైనట్లు గ్రహించాడు—'మీకు సంగీతం వచ్చుకదూ?' అన్నాడు మధూ—'అవునని' సమాధానమిచ్చి—శ్రావ్యకంఠి కంఠమెత్తి మధురరాగాన్ని ఆలాపిస్తోంది-మధూలో యెన్నడూలేని సంతోషం మూర్తీభవించింది—ఇన్ని సంవత్సరాలు అశాంతితో గడిపింది. వ్యర్థజీవితమని ఒక్కసారి విచారించాడు—ఆ పాటలోని గంభీరభావాలే అతనిలో ఆనందమును రేకెత్తించినది. వికసించిన అతని హృదయకుసుమం మలయగానంలో అటునిటు కదిలిపోయింది—

మధూ—మీ గానామృతాన్ని యిన్నాళ్ళ అజ్ఞాతంగా వుంచారా?

శ్రావ్య—నేనూ విరాగినే! నాకూ హృదయం వుంది—దీన్ని యే దరిద్ర క్షణిక భోగలాలస పురుషునికిచ్చినా అది శాశ్వితము గాదు. శాశ్వితమైన వుత్తమస్థానాన్ని పొందే విరాగులదే—యీ శాశ్విత హృదయవాంఛితము—

మధూ—నా అవమానం నా హృదయానికి తీవ్రమైన దెబ్బతగిలింది—మీ మధురకంఠం దీన్ని వుపసంహరించింది. ప్రతినిత్యమూ మీదగ్గరనే


ఉర్దూ తెలుగు స్వబోధిని
పేజీలు 140
ఉర్దూ భాషను నేర్చుకొనవలెనను - అభిలాషకలిగిన ప్రతిఆంధ్రుడు మహమ్మదీయుడు తెలుగు ద్వారా ఉర్దూ నేర్చుకొనుటకు తగినసులభమైన గ్రంథము.
వెల - 1-8-0
వి.పి.. 2-1-0
వలయువారు:
శ్రీ రామా బుక్ డిపో
మార్కెటువీధి, సికింద్రాబాద్.

వుండి సంగీతాన్ని నేర్చుకుంటాను—మీ శిష్యునిగా అంగీకరిస్తారా !

శ్రావ్య—మీబోటివారి కోసరమే మా సంగీత విద్యాలయం సృష్టింపబడింది—

అది ప్రదోషపకాలం—అంతటా నిశ్శబ్దంగా వుంది—నదీతరంగాలు-సన్నని శ్రుతిని మేళవిస్తూన్న సమయంలో మధూ లేచి వీణ మీటుతున్నాడు—సరస్వతీనది తరంగ హస్తాలతో తాళము వేస్తోంది-మధూ సంగీతంలో మేటి అనిపించుకున్నాడు—ఉగాది వచ్చింది—మధూ ఒకపాట వ్రాశాడు—శ్రావ్యకంఠి దాన్ని పాడింది. చాలబాగుంది—గానమందిరంవారంతా సంగీతవాద్యాలతో తీర్చి కూర్చున్నారు. మధూ యింకా రానేలేదు. శ్రావ్య కంఠి కబురంపింది మధూకోసమై. అంతా 'తాన్ సేన్' వస్తున్నాడని యెదురుచూస్తున్నారు. అశాంతి గూడ తన తల్లిదండ్రులతోనూ, తన రెండవ భర్త తోనూ వచ్చింది—మధూ తిన్నగా లోనికివచ్చాడు. అశాంతి హృదయం చెదిరింది. తన ప్రియుడింత వృద్ధిలోనికి వస్తాడనీ, గొప్ప తాన్ సేన్ అవుతాడనీ అనుకోలేదామె—మధూ పాట ప్రారంభించాడు—

"అశాంతి—అ-అ-అ-శాంతిదాయిక
సుఖలోల విముక్తీ నా వియోగి
సహకార—ఇ-ఇ-ఇ-కల మధురమధుర
గానమె—నన్నా... చిందీ......"


## ఈశ్వర్స్
### రత్నపురుష లేహ్యం

శుక్లనష్టము, మలబద్ధము, నరముల బలహీనత, నీరసము తగ్గించి బలము, కండపుష్టి, రక్తము, వీర్యవృద్ధి నిచ్చును.

## గనోక్వేల్

అన్ని సెగలను అద్భుతముగ తగ్గించును. ఇతర ఔషధములకు లోబడనికేసులలో సహితము యిది కుదుర్చును. మూత్రనాళమందలి మంట, రసివంటి చెడ్డనీరు స్రవించుట అద్భుతముగ తగ్గించును.

## కుముద

స్త్రీల తెల్ల, ఎర్రకుసుమలు, అకాలబహిష్టు, బుతుశూల, వెన్నునొప్పి, గుండెనొప్పి, తగ్గించును. బుతురక్తమును జారీచేయును. గర్భపాతమును కాకుండచేయును.

అన్ని గొప్ప మందులషాపులయందును దొరకును

## ఈశ్వర ఫార్మసీ,
మద్రాసు.



## సుధాచంద్రిక

అన్ని సెగలను ఒక్కరోజులో పోగొట్టును. సెగ, మూత్రనాళమందలి మంట, చురుకు తగ్గించును. గనేరియా క్రిములను ఎంతకాలము నుండియున్నను సంహరించి వ్యాధిని మొదలంట నివారించును.

## చంద్ర

స్త్రీల బుతుశూల, బుతుబద్ధము, ఎరుపు, తెలుపు కుసుమలు, రజోదోషములను పోగొట్టి, ఆరోగ్యజీవనము నిచ్చును.

చంద్ర:—గర్భాశయరోగ నివారిణి.
అన్నిచోట్ల దొరకును.

## క్షీరసముద్రం ఫార్మసీ,
రాజమండ్రి.


అని తన వెనుకటి జీవితాన్ని ప్రతిఫలించినట్లు ధ్వనించాడు—అశాంతి ముఖాన నెత్తురుబొట్టు లేదు—మళ్ళీ మధూకోసరం ఆమె హృదయం పరితపించిపోయింది. సభ అంతా పులకరించిపోయింది. ఆ మధురసంగీతంలో అతనినోట్లో అమృతం కుంభించిందనుకున్నారు—గానసభ ముగిసింది...'మధూ' అని అరచింది అశాంతి—నిర్ఘాంతపోయాడు, మధూ నిలిచి మాట్లాడుదామని అనుకున్నాడు. శ్రావ్యకంఠి అతన్ని గద్దించింది 'విరాగి' అని—మధూ మారు చెప్పకే వెళ్లిపొయ్యాడు--అశాంతి విచారవదనంతో వెనుకంజవేసింది—అశాంతి నిద్దుర లేచింది—పోస్టుమన్ ఆమెకో వుత్తరాన్నిచ్చాడు—అది చదువుతూంది, అశాంతీ...!......అశాంతీ,

అమాయిక ప్రపంచంనుండి పాపకార్యాలు చేయక క్షణిక సుఖాలకు ఆసింపకుండా విరమించుకున్న నా విరాగిజీవితముకై క్షణముకొకసారి మార్పుచెందే నీ హృదయం పరితపించుట। హాస్యాస్పదంసుమా! అదే నీవు గుర్తించాల్సిన విషయం—పారమార్థిక చింతను నాశనం చేయతలచకుసుమా! నీవు నీ ప్రియునితో యేదైతే ముఖ్యమనుకుంటావో-దాన్ని ఆశించినావు—కాని-సత్యమైన పంథా నీకు అనుకరణీయమూ—ఆదర్శనీయమూనూ— మాబోటి విరాగిజీవితమును మీరనుసరించలేరు—ఆ భోగలాలసలలో చిక్కి- అందులో ముఖ్యంగా నీబోటి స్త్రీలు అంతకన్నా ఆచరింపలేరు—కాబట్టి మాబోటి విరాగులను క్షమించి మా పంథాకు అడ్డుతగలరాదని నా ఆశయం—"

ఇట్లు,
నిష్కల్మష ప్రేమజీవి,
"వీణా మధూ"

అశాంతి వికటంగా నవ్వి పూరుకుంది—'విరాగులది విరాగులకే గోచరమని'


# వేప్రిన్




చిన్న డాక్టరు—స్వదేశీ వస్తువు

దీనిని రుద్దినయెడల గజ్జి, గాయములు, పుండ్లు, వారిపుండ్లు, కరపాణి, చెప్పుకాట్లు, మొటిమలు (PIMPLES), బొబ్బలు, కత్తిగాయములు, తామర మొదలైనవి మాయమగును. ఇది రక్తస్రావమును నిలిపి నొప్పిని పోగొట్టును. ఇంతేకాక ఇంద్రజాలమువలె తేలువిషమును పోగొట్టును. ½ ఔన్సు రు. 0-14-0.

¼ ఔన్సు రు. 0-8-0

అన్ని అంగళ్లలోను దొరకును.

ఆంధ్రదేశమంతటా ఏజంట్లు కావలెను

దిలస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,

చిక్‌పేట, బెంగుళూరు సిటీ.